## హోమ్‌వర్కు వారము - 5

**హోమ్‌వర్కు -** 'చుట్టుప్రక్కల వారికి, ప్రతి గ్రామం, ప్రతి స్థానంలోనివారికి బాబా వచ్చారు అన్న సందేశాన్ని తప్పకుండా ఇవ్వండి, వారు ఒప్పుకుంటారా లేదా అన్నది వారి భాగ్యంపై ఆధారిపడి ఉంటుంది కానీ ఫిర్యాదు రాకూడదు. చేతులోకి కరపత్రాన్ని తీసుకోకపోతే పోస్ట్‌బాక్సులో వేయండి.' – **బాప్‌దాదా**

**1. స్వమానము** – నేను బాబా సమానంగా విశ్వ సేవకుడను.

– 'బ్రాహ్మణ జీవితము ఎంత ఆవశ్యకమో అలాగే ఇప్పటి సమయానుసారంగా ప్రతి ఒక్కరికీ సేవ కూడా ఆవశ్యకమే. చేయండి, చేయకపోండి' – **బాబా**

**2. యోగాభ్యాసం –**

1. విశ్వ సేవక ఫరిశ్తానైన నేను బాప్‌దాదాతో పాటు పూర్తి విశ్వాన్ని చుట్టి వస్తున్నాను... ఒక్కొక్క దేశముపైకి వెళ్ళి అక్కడి సర్వాత్మలకు శివ సందేశాన్ని అందిస్తున్నాను.... హే ఆత్మల్లారా, మేల్కొనండి, చూడండి, మీ దుఃఖపు పిలుపును విని భగవంతుడు వచ్చేసారు... మీరు వారి నుండి సుఖము, శాంతి, ఆనందముతోపాటు ముక్తి జీవన్ముక్తి వారసత్వాన్ని పొందండి...
2. **భగవానువాచ –** 'మనసు ద్వారా శక్తులను ఇచ్చే సేవను, నోటి ద్వారా వాణి యొక్క సేవను, కర్మలతో గుణాల సేవను, సంబంధ సంపర్కాలతో సంతోషాన్ని ఇచ్చే భిన్న భిన్న సేవలలో మనసును బిజీగా ఉంచండి.'
3. విశ్వ సేవాధారి పూర్వజ ఆత్మనైన నేను ఒకసారి కల్పవృక్షం క్రింద కూర్చుని, మరోసారి విశ్వ గ్లోబ్‌పై కూర్చుని పూర్తి విశ్వాత్మలకు సర్వ గుణాలు మరియు శక్తుల సకాశ్‌ను ఇస్తున్నాను...

**3. ధారణ - ఇప్పుడు లేకున్న మరెప్పుడూ లేదు**

– 'అందరికీ బాప్‌దాదా ఇదే చెప్తున్నారు – సేవ బాగా చేయండి. సమయం ఎప్పుడైనా మారవచ్చు. ఏ సేవ కావాలంటే అది చెయ్యండి కానీ సేవను చేయలేని పరిస్థితులు కూడా వస్తాయి. కావున ఏమి చేయాలనుకుంటున్నారో అది ఇప్పుడే చేయండి. ఎప్పుడు కాదు, ఇప్పుడు. రేపటిపై ఎప్పుడూ వదలకండి అని బాబా ఎప్పుడూ చెప్తూ ఉంటారు. ఈరోజుపై కూడా వదలకండి, ఇప్పుడు.' – **భగవాన్ శివాచార్య**

**4. చింతన -**

– స్వ సేవ మరియు విశ్వ సేవ యొక్క బ్యాలెన్సును ఎలా ఉంచాలి?

– మనసా, వాచ, కర్మణ మూడు సేవలను ఒకేసారి ఎలా చెయ్యాలి?

– వ్యక్తిగతంగా ఈ మూడు సేవలను చేయడానికి ఒక ప్రణాళిక ఆలోచించండి.

– వర్తమాన సేవలలో ఏ నవీనతను తీసుకువస్తే ఆత్మలు వేగంగా బాబా పిల్లలుగా అవ్వగలరు?

**5. తపస్వీకుల కొరకు –** ప్రియమైన తపస్వీకుల్లారా! ప్రియమైన బాప్‌దాదా సేవలకోసం ప్రేరణను ఇస్తూ ఇలా అన్నారు – ఇప్పుడు సందేశాన్ని త్వరగా వ్యాప్తి చేయండి. మిగిలి ఉన్న వారు కొంతైనా వారసత్వాన్ని పొందడానికి కొంత సమయమైనా కావాలి కదా! అంతిమంలో వస్తే ఏమి పొందుతారు? కావున, త్వరత్వరగా వారసత్వాన్ని పొందడానికి ఏదైనా ఆలోచించండి. లేకపోతే, మాకు లాస్ట్‌లో ఎందుకు చెప్పారు, ముందుగా చెప్పి ఉంటే కొంతైనా వారసత్వాన్ని పొందేవారము కదా అని ఫిర్యాదు చేస్తారు. ముక్తి యొక్క వారసత్వమైతే అందరికీ లభిస్తుంది, కానీ జీవన్ముక్తి యొక్క వారసత్వము తీసుకోవాలి కదా. అందరి వరకు సందేశము వెళ్ళేందుకు ఇప్పుడు ఏదైనా ప్లాన్‌ను ఆలోచించండి.